01 page 23_01 page 23.qxd 22-05-2026 PM 11:01 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
23 మే 2026 శనివారం పేజీలు 4

ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వైసీపీ జీర్ణించుకోలేకపోతుంది..

: అన్నా క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి..

కర్నూల్ హాస్పిటల్ మే 22

ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వైసీపీ జీర్ణించుకోలేకపోతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు సర్వజన ఆసుపత్రిలో ఉన్న అన్నా క్యాంటీన్ ను మంత్రి టీజీ భరత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం చేస్తున్న వృద్ధులు, మహిళలతో మాట్లాడి సరిగ్గా భోజనం పెడుతున్నారా, రుచికరంగా ఉందా అని ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండని పదే పదే అడిగారు. ఆ తర్వాత అన్నా

క్యాంటీన్ పరిసర ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి ..ప్రజలకు భోజనం పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాస్తవ పరిస్థితి తెలుసుకునేందుకు ఈ ఆకస్మిక తనిఖీ చేశానని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రికి ఎంతో మంది ఇతర ప్రాంతాల నుండి వస్తుంటారని.. అన్నా క్యాంటీన్ లో పెడుతున్న భోజనం వల్ల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఖిఖిఆహారం చాలా బాగుందని ప్రజలు చెబుతున్నారు. ఏ ఒక్కరిని అడిగినా పాజిటివ్ రెస్పాన్స్ కనిపిస్తోంది. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను మూసివేసి అరాచక పాలన సాగించింది. మా ప్రభుత్వంలో పేదల ఆకలి అన్నా క్యాంటీన్ ద్వారా తీర్చుతున్నామని టీజీ భరత్ చెప్పారు. ఇక ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే వైసీపీ జీర్ణించుకోలేక పోతుందన్నారు.

వచ్చేనెల.. జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం

: త్వరలో వాణిజ్య బంగారం ఉత్పత్తి ప్రారంభానికి సన్నాహాలు
: ఈ ఏడాది 600 కిలోలు, వచ్చే ఏడాది 1,500 కిలోల బంగారం ఉత్పత్తి లక్ష్యం
: స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు
: మైనింగ్ రంగంతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

కర్నూలు, మే 22, ప్రభాతవార్త :

జొన్నగిరి గోల్డ్ మైన్ త్వరలో వాణిజ్య బంగారం ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామ సమీపంలో జియో మైసూర్ సర్వీసెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న గోల్డ్ మైన్స్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తున్న జొన్నగిరి బంగారు గనులలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో వచ్చే నెల నుంచే వాణిజ్య స్థాయిలో బంగారం ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సగటున ఒక కిలో బంగారం ఉత్పత్తి అవుతోందని, నెలకు సుమారు 30 కిలోల వరకు ఉత్పత్తి జరుగుతోందన్నారు. ఈ ఏడాది 600 కిలోల బంగారం, వచ్చే ఏడాది 1,500 కిలోల బంగారం ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. జొన్నగిరి పరిసర ప్రాంతాల్లో సుమారు 13 వేల టన్నుల వరకు ఖనిజ నిల్వలు ఉన్నాయని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రెండు లక్షల టన్నుల ఖనిజాన్ని ప్రాసెసింగ్ చేసినట్లు వివరించారు. ప్రస్తుతం సుమారు 300 మీటర్ల లోతు వరకు తవ్వకాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో రెండు..

• వివరాలు 2లో

తీరు..మారడం లేదు..!

- రెవెన్యూ లో విఆర్వోదే ఇష్టారాజ్యం..
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..!
- అంతు చిక్కని.. తహసీల్దార్ పనులు..?
- టౌన్‌లో అంతమంది విఆర్వోలు ఉండగా.. ఆ విఆర్వోకే ప్రాధన్యం
- ఎంక్వైరీ పేరుతో (విఆర్వో) వెళ్ళి డబ్బులు డిమాండ్..!
- రెవెన్యూ అధికారిని గుపెట్లో పెట్టుకున్న విఆర్వో
- నాయకుల పనులకే ఆ ఇద్దరు ప్రాధాన్యం
- ఏసీబీ నిఘా ఏది..?

• వివరాలు 2లో

ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ఓ మండల తహసీల్దార్ కార్యాలయం తాజాగా అవినీతి ఆరోపణలతో వార్తల్లో నిలుస్తోంది. మండల ప్రజల ఆరోపణల ప్రకారం, తహసీల్దార్ కార్యాలయంలో పని చేయించాలంటే ఖచ్చితంగా ఖర్చు పెట్టాల్సిందే. ఎలాంటి ధ్రువీకరణ పత్రమైనా.. పైసా చెల్లించకపోతే పని జరగడం లేదు అంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థల రికార్డులు, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, వారసత్వ సంబంధిత అంశాల్లో ఫీజు కాకుండా ఇతర చెల్లింపులు చేయాల్సిన పరిస్థితితో ప్రజలు తలపట్టుకుంటున్నారు. దీనిపై ఎటువంటి చర్యలు లేకపోవడం విచారకరమని అధికారుల తీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మిగనూరు క్రైం, మే 22
ప్రభాతవార్త :
ఆ తహసీల్దార్ పనులు నాయకులకే..?

నియోజకవర్గ పరిధిలోకి వచ్చే ఆ మండల కార్యాలయ తహసీల్దార్ సామాన్య ప్రజల పనులు చేయడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే అధికార పార్టీకి చెందిన నాయకుల పనులను పట్టించుకొని మరి ముందుండి పని ఆ ఇద్దరు చేస్తున్నారని, మండల ఆఫీసుకు వెళ్ళిన ప్రజలు ఆరోపిస్తున్నారు. నాయకులకు కుర్చీ వేసి మరి పని చేస్తున్నాడు అని, నాయకులు వెళ్తే ఎటువంటి పనైనా చేతులు తడుపుకొని మరి వేగవంతంగా పని చేస్తున్నాడని, సామాన్య ప్రజలు వెళ్తే పట్టించుకోవడం లేదంటూ మండలానికి చెందిన ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

II సీట్లకు పరిమితమైనా..
జగన్‌కు బుద్ధి రాలేదు..!

: నాడు మీ ప్రభుత్వంలో గుర్తుకురాని మావిగన్ ?
: నేడు ఎందుకు జగన్ ..

తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం..

ఆదోని, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి;

మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినాయకత్వం నచ్చక 151 నుండి ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ కు బుద్ధి రాలేదంటూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం ఘాటు వాక్యాలు చేశారు . ఈ మేరకు శుక్రవారం తన స్వగృహం ఉమ్మి ప్యాలెస్ లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు వారు మాట్లాడుతూ నేను మంచివాడిని, నీతివంతుడిని అని చెప్పుకోవడం సులువు కానీ మంచి పనులు చేసి ప్రజల గుండెల్లో నిలవడం జగన్ కి కష్టం అని అన్నారు . దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి సమయంలో ప్రజల భావోద్వేగాలను సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్న వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఇప్పటికే జగన్‌కు తగిన తీర్పు ఇచ్చి 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు .ముఖ్యమంత్రి చంద్ర బాబు కుటుంబ విషయాల్లో జగన్ అనవసర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. టిడిపి ప్రభుత్వం"సూపర్ సిక్స్" హామీల అమలుతో పేద ప్రజలకు మేలు చేస్తోందన్నారు. జగన్ పదే పదే మాట్లాడుతున్న"మావిగన్" అనే అంశం మీ ప్రభుత్వంలో ఎందుకు గుర్తుకు రాలేదో చెప్పాలని ఎద్దేవా చేశారు .ఇకనైనా ప్రజల తీర్పును గౌరవించి బాధ్యతాయుత రాజకీయాలు చేయాలని సూచించారు.

ఈవియం గోదాములను పరిశీలించిన.. కలెక్టరు

నంద్యాల, మే 22,ప్రభాతవార్తప్రతినిధి

బారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు నిర్వహిస్తున్న మాసపే తనికీల్లో బాగంగా నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో భద్రపరచిన ఈవీయంల గోదాములను జిల్లా కలెక్టరు రాజకుమారి శుక్రవారము ప్రత్యక్షంగా పరిశీలించారు సందర్బమగా డోర్ లాక్ సీళ్ల స్థితిని పరిశీలించి ఈవీయంల భద్రతకు సంబందించయిన రక్షణ చర్యలు భద్రాతప్రమానాలు ఎన్నికల కమీషనఖ్ మార్గదర్శకాల ప్రకారము సమర్దవంతంగా అమలవుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షించారు. అనంతరము పోలీపు లాగ్‌బుక్‌ను పరిశీలించి విదుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పిసిటిసి పర్యవేక్షణ వ్యవస్థ పనితీరును పరిశీలించారు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సంబందిత అదికారులకు కలెక్టరు స్పష్టము చేశారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ. రామునాయక్ ఆర్డిఒ విశ్వనాదు, తహశీలుదారు సత్యశ్రీనివాసులు ఎలక్షన్‌డిటిమనోహరు.తదితరులు పాల్గొన్నారు.

పాతపేట ప్రజల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే కోట్ల

డోన్ మే 22 ప్రభాతవార్త :

పాతపేట ప్రజల చిరకాల కోరిక శుక్రవారం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నెరవేర్చారు పాత పేటలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పునఃప్రారంభోత్సవ కార్యక్రమం పట్టణ ప్రజల అభిప్రాయం మేరకు పున ప్రారంభించడం పట్ల పట్టణంలోని పాతపేట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ప్రజల ఇబ్బందులను గుర్తించి తిరిగి ఆస్పత్రి సేవలను ప్రారంభించడం పట్ల గర్వంగా ఉందని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజలకు నాణ్యమైన వైద్యం సేవలు అందించడానికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రజలకు అత్య

వసర సమయంలో రక్తం సులభంగా అందుబాటుకి ఉండేలా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు అలాగే కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగుల దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే చికిత్స పొందే విధంగా ఆధునిక సదుపాలతో డయాలసిస్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురాను న్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి నరసింహులు కమిషనర్ ప్రసాద్ గౌడ్ డి.ఎస్.పి పి శ్రీనివాసులు సీఐ ఇంతియాజ్ భాష డాక్టర్లు సూపరింటెండెంట్ హనీఫ్ మహర్షి సమీరా టిడిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు సలింద్ర శ్రీనివాస్ యాదవ్ కోటికే హరి కిషన్ తదితరులు పాల్గొన్నారు

వైసిపి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి మాజీ మంత్రి బుగ్గన

డోన్ మే 22 ప్రభాతవార్త :

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి విజయం సాధించడానికి కృషి చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు శుక్రవారం వైసీపీ కార్యాలయం నందు మండల బి ఎల్ ఏ లతో సమావేశం నిర్వహించారు వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టిడిపి వారికి చాలా మేధస్ ఎక్కువ కాబట్టి వారిని తిప్పికొట్టి మనము విజయం సాధించడానికి కృషి చేయాలి అన్నారు అదేవిధంగా ప్రతి గ్రామంలో బి ఎల్ ఏ లు ఎవరికి భయపడవలసిన పనిలేదని ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే బాధ్యత తనపై ఉందని కావున ప్రతి ఒక్కరూ వైసిపి

హాయంలో చేసిన పనుల గురించి ప్రజలకు వివరించి ఓటు బ్యాంకును మన ఓటరుగా చేసుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే తమ సత్తా ఏంటో చూపించాలని కార్యకర్తలకు జోష్ నింపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్యాల భాస్కర్ రెడ్డి ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి శ్రీరాములు సోమేశ్ యాదవ్ సోంపురం వేమారెడ్డి దొరపల్లె చిరంజీవి మల్కాపురం నాగరాజు మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల బి ఎల్ ఏ లు పాల్గొన్నారు

అర్జీలకు నాణ్యమైన పరిష్కారాలు

: పెండింగ్ అర్జీలపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్న కలెక్టర్
: పాణ్యం నియోజకవర్గంలో రెండవ విడత పర్యటన నిర్వహణ

కర్నూలు, మే22, ప్రభాతవార్త :

ప్రతి నియోజకవర్గంలో ఒక నెలఒక నియోజకవర్గం4 పర్యటనలు.. కార్యక్రమాన్ని నెలలో నాలుగు సార్లు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటికి నాణ్యమైన పరిష్కారాలు చూపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాణ్యం నియోజక వర్గంలో నిర్వహించిన రెండవ విడత పర్యటనలో భాగంగా స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడతలో స్వీకరించిన అర్జీలపై అధికారులు తీసుకున్న చర్యలకు సంబంధించిన ఆదేశాలు వెంటనే జారీ చేయాలని సూచించారు. పరిష్కరించగలిగే అర్జీలపై తక్షణ చర్యలు తీసుకుని సంబంధిత ఆదేశాలు జారీ చేయాలన్నారు. వచ్చే శుక్రవారం నిర్వహించే మూడవ విడత పర్యటనకు రెండవ విడతలో వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధించిన ఆదేశాలు, ఎండార్స్‌మెంట్‌లు తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులకు సూచించారు. అర్జీలపై తీసుకున్న చర్యలను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. బ్రిడ్జిలు, రోడ్లు వంటి ఆర్థిక సంబంధిత అభ్యర్థనలపై ఏ దశలో చర్యలు కొనసాగుతున్నాయో అర్జీదారులకు స్పష్టంగా తెలియజేస్తే వారికి అవగాహన కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిష్కరించలేని అర్జీల

విషయంలో కూడా కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. నాల్గవ విడత పర్యటనలో గత మూడు విడతల్లో పరిష్కరించిన గ్రీవెన్సులను ప్రదర్శించడంతో పాటు, పరిష్కరించలేని అర్జీల కారణాలను కూడా ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. అర్జీదారులకు ఎండార్స్‌మెంట్ ఇచ్చిన అనంతరం సంబంధిత అక్నాలెడ్జ్‌మెంట్ కాపీలను అధికారులు భద్రపరచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కృష్ణ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ విజయ, డీఎంహెచ్‌వో డా. కామేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, డ్వామా పీడీ నరసింహారెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, మే 22, ప్రభాతవార్తః

రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఆయన ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరించారు. అనంతరం అయాశాఖల అధికారులను సమస్యలను పరిష్కరించాలని అదేశించడం జరిగింది. అలాగే సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.3,65,101ల చెక్కులను లబ్దిదారులకు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మీ అధికారులతో కలిసి పంపిణి చేశారు. వైద్య చికిత్స నిమిత్తం ఖర్చుచేసుకొని ఆర్థికంగా చితికిపోయిన అర్హులైన ప్రతిఒక్కరికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థికచేయూత అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు అయా కార్యక్రమాల్లో ఎంపీడీవో ఫజుల్ రహిమాన్, తహశీల్దార్ నాగమణి, అయాశాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనాభా గణనను వేగవంతముగా పూర్తి చేయాలి

: నంద్యాల జిల్లాఓ 83.26 శాతము జనాబా గణన పూర్తి

నంద్యాల, మే 22,ప్రభాతవార్తప్రతినిధి :

జిల్లాలో జనాభా గణన ప్రక్రియను వేగవతంమగా ఖచ్చితత్వంలో పూర్తి చేయాలి సెన్సెస్ డైరెక్టరు నివాస్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు.శుక్రవరాము అమరావతి సూచివాలయం నుండి జనాబా గణన పురోగతిపై అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈసమావేషము కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి జిల్లా కలెక్టరు రాజకుమారి తదితరుతు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మొత్తంజనాబా సుమారు 21.36 లక్షలుగానమోదు అయిందని తెలిపారు. ఎన్నికల అంచనాల ప్రకారము జిల్లా జనాబాసుమారు 19.1 3లక్షలుగా ఉండగా గ్రామవర్డు సచివాలయాల డేటా ప్రకారము అది 20లక్షలు వరకు ఉండే అవకాశముముందని వివరించారు. పాణ్యం మండలంలో జనామా గననలో వ్యత్యాసాలుఅదికముగా ఉన్నాయని కలెక్టరు తెలిపారు.మండల పరిదిలో రెండు ఇంజనీరింగు కాలేజిలు ఒక మెడికల్ కాలేజిలతో పాటు ప్రవేటు విద్యాసంస్థలు ఉండటముతో ఇతర జిల్లాలు రాష్ట్రాలనుండి నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపద్యములో విద్యా సంస్థలు అక్కడ పెద్ద సంఖ్యలో విద్యాఉలు అక్కడ నివసిస్తున్నారని పేర్కొన్నారు. హాష్టల్లో ఉంటున్న విద్యార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారి వివరాలను సమగ్రంగా నమోదు చేయాల్సిన అవసరము ఉందన్నారు. అదే విదముగా నంద్యాల పట్టణంలో బ్యాకింగ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొదడముతో ఇతర రాష్ట్రాల నుండి కూడా అనేక మంది విద్యార్థులు అభ్యర్థులు అక్కడికి వస్తున్నారని తెలిపారు. నమోదుదశలో ఉన్నట్లు వెల్లడించారు. గుంటూరు అమరావతి ప్రాంతాల్లో అమలు చేసిన విదానాలను అదర్శంగా తీసుకుని ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని సూచించారు. అలాగే లాక్ చేసి ఇళ్లను తిరిగి సందర్శించి వివరాలు సేకరించడముతో పాటు ఎవరూ మిగిలిపోకుఏండా జనాబా గణన ప్రక్రియ పూర్తి స్థాయిలో విజయవంతము చేయాలని అదేశించారు.

నంద్యాలలో బిల్డింగ్ పర్మిట్ వివాదము..కళ కళం..!

: ఇంటి నిర్మాణ అనుమతితో బారీ కమర్శిల్ భవనం నిర్మాణమా?

: జి4కు మాత్రమే పర్మిట్.. : అదనపు అంతస్తుల నిర్మాణంపై అరోపనలు

: బిపియస్ పేరుతో అక్రమాలకు మార్గం సుగమంచేస్తున్నారా..!?

: మున్సుపల్ అదికారుల మౌనము వెనుక రాజకీయలవత్తిడిలా..!?

నంద్యాల, మే 22, ప్రభాతవార్త : నంద్యాల పట్టణంలో సలీం నగరు వార్డు నెంబరు 25లో నిర్మాణలో ఉన్న ఓ బారీ భవనము ప్రస్తుతము వివాదాస్పదంగా మారింది. మున్సుపల్ నుంచి నివాస గృహానికి మాత్రమే అనుమతి తీసుకున్న ప్రస్తుతము అక్కడ బారీ కమర్శిల్ భవనము నిర్మాణము .జరుగుతోందంటూ స్థానికులు అరోపిస్తున్నారు. ఈ వ్యవహారం పట్టణంలో చర్చనాయాంశంగామారింది,. టౌన్‌ప్లానింగ్ విభాగం 17 జులై 2025ప పర్మిట్ నెంబరు 1017న0036బినాన్ యస్యన్ 2025 ద్వారా ని.నాగ రాఘవేంద్రరెడ్డి అనూష అలూరి పేర్లపై గ్రౌండు ఫ్లోర్‌తో పాటు జి+4 వరకు మాత్రమే రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు అదికారిక పత్రాలు వెల్లడిస్తున్నాయి అయితే ప్రస్తుతము కమర్శియల్ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుతోందని స్థానికులు చెబుతున్నారు. అంతే కాకుండా అనుమతించిన ప్లాన్‌కు మించి అదనపు అంతస్తుల నిర్మాణము జరుగుతోందన్న అరోపనలు వినిస్తున్నాయి. ఇది సాదారణ నివాస భవనము కాదు కార్పరేట్ స్థాయి అసుపత్రి నిర్మాణంలా కనిపిస్తోంది. అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.అయితేఅసుపత్రి నిర్మాణనికి అవసరమైన ఫైర్ ఎన్ఒసి ట్రాపిక్ క్లియరెన్స్ పార్కింగ్ ప్రమాణాలు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ అనుమతుల వంటి కీలక అంశాలపై స్పష్టత లేకపోవడము మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. టౌన్ ప్లానింగ్ నిపుణుల అబిప్రాయం ప్రకరాము మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం చేపడితే అవి అనదికార నిర్మాణల కింద పరిగణించ పడతాయి(బిపియస్) ద్వారా కొన్ని ఉల్లంఘనలను భవిషత్తులో రెగ్యులరైజ్ చేసుకునే అవకాశము ఉన్నప్పటికి అది ముందగనే అక్రమ నిర్మాణాలకు అనుమతి కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇపుడు ప్రదానంగా చర్చకు వస్తున్న అంశం ఏమిటంటే ఈ అదనపు అంతస్తుల నిర్మాణానికి సంబందించి బిపియస్ కోసం దరఖాస్తుచేశారా మున్సుపాల్టి నుంచి ఎలాంటి అదనపు అనుమతులు తీసుకున్నారు? లేక ఎలాంటి రెగులలరైజేషన లేకుండనే పనులు కొనసాగుతున్నాయి? ఇదిలా ఉండగా ఇటీవల నిర్మాణన్ని నిలిపివేయాని అదికారులు వెల్లిన సమయంలో రాజకీయ ఒత్తిడులు తెచ్చి చర్యలు నిలిపి వేశారనే ప్రచారము కూడా స్థానికంగా వినిపిస్తోంది.దీనిపై అదికారికంగా ఎలాంటి స్పష్టత లేకనోయిన ఈఅంశం ఇప్పుడు మర్తి చర్యకు దారి తీసింది,.మరొక వైపు సామాన్య ప్రజలుచిన్న చిన్న సెట్బ్యాక్ ఉల్లంఘనలకే నోటీసులు ఎదుర్కొంటుంటే బారీ కమర్శియల్ నిర్మాణాల విషయములో అదికారులుఎందుకు మౌనము పాటిస్తున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి డబ్బు రాజకీయ పలుకుబడిఉన్న వారికి వేరే నిబందనలు సామాన్యులకు వేరే నిబందనాలా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు నిబందనలు ప్రకరాము అనుమతులకు విరుద్దంగా నిర్మాణం జరిగితే వెంనే నోటీసులు జారీ చేయడము అదనపు అంతస్తుల పనులను నిలిపివేయమడు అసరమైతే జరిమానలు విదించడము వంటి అదికారాలు మున్సుపాల్టికి ఉన్నాయని నిపుణులు గుర్తు చేస్తున్నారు. తీవ్ర ఉల్లంఘనలు నిర్దారణైతే అక్రమ అంతస్తులను తొలగించేఅవకాశము ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా తగిన సెట్బ్యాక్ లేకుండా బారీ భవనాలు నిర్మించడము భద్రతాపరమైన ప్రమాదాలుకు దారి తీసే అవకాశము ఉందని స్థానికులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అగ్నిప్రమాదాల సమయంలో అత్యవసరవాహానాలు సైతము వెళ్లలేని పరిస్థితులు తలెత్తతున్నాయి. అప్పటికైనా జిల్లా ఉన్నతాదికారులు మున్సుపల్ కమీషనరు విజిలెన్సు విబాగంస్పందించి మంజూరైన అసలు ప్లాన్ ఏమిటి ప్రస్తుతం నిర్మాణం ఎంతవరకు జరిగింది అదనపు అంతస్తులకు అనుమతులున్నాయి? బిపియస్ కోసం దరఖాస్తు చేశారా అసుపత్రి నిర్మాణానికి అవరమైన ప్రత్యేక అనుమతులుతీసుకున్నారా అనే అంవాలపై సమగ్ర విచారన జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

వచ్చేనెల.. జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) : కిలోమీటర్ల లోతు వరకు మైనింగ్ విస్తరించే అవకాశం ఉందన్నారు. లోతుకు వెళ్లే కొద్దీ బంగారం నిల్వలు మరింత పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. రాష్ట్రానికి అవసరమైన బంగారంలో 50 నుంచి 60 శాతం వరకు జొన్నగిరి ప్రాజెక్ట్ ద్వారానే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా బంగారం దిగుమతుల భారం తగ్గి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయవచ్చన్నారు. జొన్నగిరిని దేశంలోని "గోల్డ్ హబ్"గా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మైనింగ్ రంగంలో ఇంకా విస్తృత అవకాశాలు ఉన్నాయని, అనంతపురం జిల్లా రామగిరి ప్రాంతంలో కూడా గోల్డ్ మైనింగ్‌కు అనుకూల ప్రాంతాలను గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధికి అవసరమైన బ్లాకులను గుర్తించి టెండర్ ప్రక్రియలు పూర్తి చేస్తున్నామని తెలిపారు. క్వార్ట్జ్ ఖనిజానికి విలువ ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి సోలార్ ప్యానెల్స్ వంటి ఉత్పత్తులను రాష్ట్రంలోనే తయారు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో సరైన ప్రోత్సాహం లేకపోవడంతో జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గోల్డ్ మైనింగ్ కార్యకలాపాలు వేగవంతమయ్యాయని తెలిపారు. ఇప్పటికే 300 నుంచి 400 మందికి పైగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం ఉపాధి కోసం వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు గోల్డ్ మైన్ కారణంగా స్థానికంగానే ఉపాధి లభిస్తోందన్నారు. భూసేకరణలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని, గ్రామసభ ఆమోదం తప్పనిసరిగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పర్యావరణ నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఓపెన్ మైనింగ్ కార్యకలాపాలు కూడా ప్రారంభం కానున్నాయని, దాంతో మరింత పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. మైనింగ్ రంగం ద్వారా సంపద సృష్టితో పాటు ఉపాధి కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించి మైనింగ్ రంగంలో గత ఏడాదితో పోలిస్తే 30 శాతం వృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఓబులేసు, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, బోయ కార్పొరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ, గ్రంథాలయ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగిని, డీఎస్పీ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

తీరు..మారడం లేదు..!

(మొదటి పేజీ తరువాయి) : ఆఫీసు భవనంలో బహిరంగంగా సహాయంగా డబ్బులు తీసుకునే వ్యక్తులు ఉంటారని, అంతర్గతంగా వ్యవస్థే అలా ఏర్పడుతుందని, గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. ఎంక్వైరీ పేరుతో (విఆర్వో) వెళ్ళి డబ్బులు డిమాండ్..!మండలంలో ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు ఇలా పలు పనుల మీద ఎంక్వైరీకి వెళ్లిన సదరు విఆర్వో ఎంక్వైరీ పూర్తైన తరువాత తిరిగి వెళ్లకుండా బాధితుల ఇంటి దగ్గరే కూర్చొని, మీ పని జరగాలంటే మీరు కొంత డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ ఎంత ఇవ్వాలో కూడా సదరు బాధితులకు తెలిపి అడిగినంత ఇస్తేనే పని జరుగుద్ది అని అంటున్నట్లు పలువురు మండల కేంద్రంలో చర్చించుకుంటున్నారు. మండలానికి చెందిన పలువురి దరఖాస్తులు కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉంటున్నాయని, ఇలా కొంతకాలంగా కొనసాగుతున్న విషయం అని స్థానికులు అంటున్నారు. ఈ తరహా వ్యవస్థ అన్యాయానికి, సామాన్య ప్రజల న్యాయ హక్కులకు ఆటంకం కలుగుతుందని, స్థానిక మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు విఆర్వో తహసీల్దార్ కు ఎంత చెప్తే అంతే.. విఆర్వో చెప్తే ఎంతటి పనినైనా చెయ్యకుండా తహసీల్దార్ ఆపేస్తాడు అంటూ ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. గతంలో తహసీల్దార్ దగ్గర పని చేసిన వారినే, తను చెప్తే వినే వ్యక్తులను స్థానిక అధికార పార్టీ నాయకుల పలుకుబడితో ఆ మండల కార్యాలయానికి ఇంచార్జీ కింద వచ్చి, జోరుగానే కాసులతో జేబులు నింపుకుంటున్నారని, ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతు చిక్కని.. తహసీల్దార్ పనులు..? సదరు తహసీల్దార్ పనులు చేస్తే ఎంతటి వారికైనా గుర్తు పట్టడం సాధ్యం కాదు.. ఆ మాదిరిగా తహసీల్దార్ పనులు చేస్తుంటాడని, మండల కేంద్రంలో ప్రజలు జోరుగానే చర్చించుకుంటున్నారు. స్థానికంగా బలగం ఉన్న నాయకులకే తహసీల్దార్ పనులు చేస్తుంటాడని, స్థానిక ప్రజలను పట్టించుకోడని ఆరోపణలు జోరుగానే వినిపిస్తున్నాయి. ఏదైనా పని మీద వెళ్తే బ్రతిమిలాడించుకొని కూడా పని చేయకుండానే వెనక్కి పంపిస్తాడని, అదే నాయకులు వెళ్తే క్షణాల్లో చేస్తుంటాడని, నాయకులతో పట్టణంలోని ఆర్కే కంటి వైద్యశాల సమీపంలో ఉన్న ఓ భవనంలో కూర్చొని, మరి సెటిల్ మెంట్ చేసుకుని పని పూర్తి చేస్తుంటారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవిన్యూ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విఆర్వో ను ఎమ్మిగనూరు కూతవేటు దూరంలో ఉన్న గ్రామానికి బదిలీ చేయగా.. కొద్ది రోజులు అనంతరం తిరిగి పట్టణ ఇంచార్జీగా బాధ్యతలు చేపట్టి.. తిరిగి అవినీతి సామ్రాజ్యాన్ని నలువైపులా విస్తరించుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బదిలీ పై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఇంచార్జీ బాధ్యతలు తొలగించి తిరిగి ఆదే గ్రామానికి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో కొద్ది రోజులు మోనంగా ఉండి.. ప్రస్తుతం ఇంచార్జీ తహశీల్దార్ కు తోడుగా తిరిగి టౌన్ విఆర్వో గా పోస్టింగ్ వేయించుకున్నాడనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలంలో పని చేస్తున్న ఆ తహసీల్దార్ అధికార పార్టీ చెప్పినట్టు వినకపోవడంతో త్వరలోనే బదిలీ పై వెళ్లే సమయం దగ్గర పడటంతో ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు మండల ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.! నాయకులకు పనిచేస్తున్న తహసీల్దార్ పై ఇప్పటికైనా ఉన్నత అధికారులు తహసీల్దార్ పై నిఘా పెంచి, చర్యలు తీసుకోవాలని మండలంలోని సామాన్య ప్రజలు కోరుతున్నారు. నా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం.. శ్రీనివాసులు తహసీల్దార్ ఎమ్మిగనూరు రెవెన్యూ కార్యాలయంలో విఆర్వో ఇద్దరు భార్యలు ఉన్నప్పటికీ కేవలం కాసుల కక్కుర్తితో తప్పుడు నివేదికలతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ చేశారని, అదేవిధంగా కలుగొట్ల గ్రామంలో ఓ రైతుకు తెలియకుండా కొన్ని సెంట్లు మ్యూటేషన్ చేసి భారీ మొత్తంలో విఆర్వో వసూళ్లు చేసినట్లు సమాచారం పై తహశీల్దార్ ను వివరణ కోరగా అందుకు ఆయన నా దృష్టికి తీసుకువస్తే వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. రెవిన్యూ కార్యాలయంలో రాజకీయ నాయకులు వేరు, ప్రజలు వేరే విధంగా చూడటం లేదు. అందరినీ సమానంగా చూస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

మహిళపై దాడి.. వ్యక్తిపై కేసు నమోదు

కొత్తపల్లి, మే 22, ప్రభాతవార్త: ఓ మహిళపై మద్యం మత్తులో దాడిచేసిన ఘటనలో ఓ వ్యక్తిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ జయశేఖర్ శుక్రవారం రాత్రి తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని ముసలిమడుగు గ్రామానికి సంగేం రాజు అనే వ్యక్తి గురువారం రాత్రి మద్యం తాగి తన భార్యతో గొడవపడుతున్నారు. ఆ సమయంలో ఆతని కొడుకు వంశీ ఇద్దరిని నివారించబోయారు. ఆ సమయంలో కొడుగు తండ్రిని ఒక దెబ్బకొట్టారు. దాంతో కోపోద్రికుడైన రాజు తన కొడుకును కొట్టెందుకు వెళ్లాడు. అక్కడే ఉన్న రాజు తల్లి శాంతమ్మ మనువడైన వంశీని తీసుకెళ్లి తమ్ముడు భార్య అయిన సరోజమ్మ ఇంట్లో దాచింది. అయితే రాజును కొడుకు బయటకు పంపాలని ఇంటిపైకి వెళ్లారు. కొడుకు అడ్డుకోబోయిన తల్లి శాంతమ్మను బానంతో దాడిచేయగా కుడికాలిపై రక్తగాయాలు అయ్యాయని తెలిపారు. మళ్లీతోయ్యబోతుండగా తమ్ముడి భార్య సరోజమ్మ అడ్డురావడంతో ఆమెపై కూడ బానంతో దాడిచేయగా కడుపుపై రక్తగాయాలు అయ్యాయి. వారిద్దరు భర్త సహాయంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందుతున్నారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో సరోజమ్మ పోలీసులను ఆశ్రయించి రాజుపై ఫిర్యాదుచేశారు. ఆమె ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి అరుదైన గౌరవం

: కళాశాల అధ్యాపకుడికి వెంకట కృష్ణయ్యకు డాక్టరేట్ ప్రాధాన్యం

ఆత్మకూరు, మే 22, ప్రభాతవార్త: జిల్లాలో ని శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర (హిస్టరీ) అధ్యాపకుడు టి. వెంకట కృష్ణయ్యకు ప్రతిష్టాత్మక డాక్టరేట్ లభించింది. మణిపూర్ రాష్ట్రం ఇంఫాల్‌లోని "బిర్ తికేంద్రజిత్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. పరిశోధనకు గుర్తింపు ఈశాన్య భారతదేశంలో వలస సమూహాలు చారిత్రక కారణాలు సామాజికరాజకీయ ప్రభావాలు" (మైగ్రేషన్ గ్రూప్స్ ఇన్ నార్త్ ఇండియా హిస్టరికల్ ఇంపాక్ట్స్) అనే అంశంపై వెంకట కృష్ణయ్య సుదీర్ఘ పరిశోధన చేశారు. ఆయన చేసిన విశేష కృషిని ప్రతిభను గుర్తించిన సదరు విశ్వవిద్యాలయం, డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ డాక్టరేట్ పట్టాను అందజేసింది. కళాశాల సిబ్బంది అభినందనలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి జాతీయ స్థాయి విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ పద్మావతి తోటి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. వెంకట కృష్ణయ్యను ఘనంగా సత్కరించి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ విజయం కళాశాలకే కాకుండా ఈ ప్రాంతానికి గర్వకారణమని ప్రిన్సిపాల్ కొనియాడారు.

కులగణనపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

: ఈ. వెంకటరమణ గౌడ్..

బనగానపల్లె, మే 22, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టే అంశంపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చారిత్రాత్మకమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు ఈ. వెంకటరమణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేయడం సామాజిక న్యాయం సాధనలో కీలకమైన ముందడుగని అన్నారు. కులగణన నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం విధానపరమైన అంశమని, ఇందులో న్యాయస్థానం జోక్యం చేసుకోదని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం స్వాగతించదగ్గ విషయమని పేర్కొన్నారు. అలాగే, కోర్టులో కేంద్ర ప్రభుత్వం కులగణన అవసరాన్ని సమర్థవంతంగా వివరించిందని తెలిపారు. బీసీ కుటుంబాలు జనగణన సర్వేలో చురుకుగా పాల్గొని, ఇంటింటికి వచ్చే సర్వే బృందాలకు తమ కుల వివరాలను గర్వంగా నమోదు చేయించాలని ఆయన పిలుపునిచ్చారు. మన సంఖ్య తెలిసినప్పుడే మన హక్కులు సంపూర్ణంగా దక్కుతాయి అని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు నందవరం శ్రీనివాసులు, టైలర్ దస్తగిరి, వెంకటాపురం శేఖర్, టైలర్ మోలాలి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు బ్రిడ్జిలను పునర్నిర్మించాలి..

బనగానపల్లె, మే 22, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామం సమీపంలో ఉన్న బ్రిడ్జిలను వెంటనే పునర్నిర్మించి, రాబోయే వర్షా కాలంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ, బనగానపల్లె నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న ఈ బ్రిడ్జిలు అడుగుభాగంలో ఉండటంతో వర్షాకాలంలో నీరు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, కార్ల సైలెన్సర్లలో నీరు చేరి వాహనదారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అధిక వర్షాలు కురిసిన సమయంలో గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, రైతులు పొలాలకు వెళ్లడం, విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడం కష్టసాధ్యంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున శాసనసభ్యులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెంటనే స్పందించి కల్వర్టుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి పాల్గొన్నారు.

పులికుంట చెరువులో జలధారజలహారతి కార్యక్రమం



వెల్దుర్తి, మే 22, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశాల మేరకు వెల్దుర్తి పట్టణ సమీపంలోని బ్రహ్మగుండం పుణ్యక్షేత్రం వద్ద ఉన్న పులికుంట చెరువులో జలధార జల హారతి కార్యక్రమం ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పులికుంట చెరువు (పిఆర్ ట్యాంక్), ఎక్స్‌కవేటర్ ఎక్స్‌సిఎంజి 210 తో పనులు ప్రారంభించబడ్డాయన్నారు . ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు బలరాం గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్ , బొమ్మన రమాకాంత్ రెడ్డి, ఎంఐ, డిఇఇ, ఏఇఇ ఇంజనీర్లు, ఎంపిడిఓ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ రవి కిషోర్ , ఇజిఎస్ సిబ్బంది, ఇఓ లక్ష్మీ నాథ్, ఇఎన్ఎ, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

పత్తికొండ, మే 22, ప్రభాతవార్త: పత్తికొండ మండలం కొత్తపల్లి గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ సుజాత గారు తెలియజేశారు ఆడపిల్లలకు 18 సం..మగ పిల్లలకి 21 సంవత్సరాలు నిండిన తర్వాత గ్రామాలలో వివాహాలు చేయాలని లేని పక్షంలో చట్టరీత్య అది నేరం అవుతుందని ఆమె గ్రామస్తులు తెలియజేశారు అదేవిధంగా 18 సంవత్సరాల లోపల ఆడపిల్లలకి వివాహం చేసినట్లయితేచాలా సమస్యలు వస్తాయని ఆమె సందర్భంగా తెలియజేశారు. సైనింగ్ టీచర్ కళ్యాణికి గారు పాల్గొని చిన్న వయస్సు మ్యారేజి చేయటం వలన పిల్లలకు చాల సమస్యలు ఎదుర్కోనవలసి వుంటుంది. కావున పిల్లలకు చదువులు చెప్పి వలిసి వుంటుంది వారిని భారము అనుకోకూడ వీరికి ఉన్నత చదువులు వారిని ప్రోత్సాహించవలెనని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు ఇందులో మెడికల్ సిబ్బంది సాయిబాబా ప్రకాశ్ వరలక్ష్మి రమేష్ అనిల్ బిస్మిల్లా సుజాత అంగన్ వాడి టీచరు పోలీస్ శాఖ తరపున హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ పాల్గొనడం జరిగింది.

సాయి తోనే ఏదైనా సాధ్యం..!

ఆదోని, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి ; పదవిలో ఉన్నా లేకున్న సాయి ప్రజా పక్షం, సాయి తోనే ఏదైనా సాధ్యమంటూ ఐఎఫ్టియు నాయకులు మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ను ప్రశంసించారు . ఐఎఫ్టియు పోరాటం ద్వారా సాధించుకున్న పిఎఫ్,పెన్షన్ బకాయిలు ,ఏదైనా పోరాటం ద్వారా హక్కులు నెరవేరుతాయి అన్న దానికి నిదర్శనమన్నారు ఈ మేరకు స్థానిక ఆదోని డివిజన్లో ఉన్నటువంటి రాయలసీమ మిల్లు కార్మికుల పిఎఫ్ బకయిలను, పిఎఫ్ ఆఫీసులో చెల్లించినందుకు రాయలసీమ మిల్లులో కార్మికుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసిపి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయి , వైస్సార్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, అడ్వకేట్ జీవన్ సింగ్ సార్,ఐ ఎఫ్ యు రాష్ట్ర నాయకులు సురేష్, జిల్లా కార్యదర్శి వెంకప్ప, నరసన్న మాట్లాడుతూ కార్మికుల పిఎఫ్, పెన్షన్ పూర్తిస్థాయిలో కార్మికులకు అందించాలని గత రెండు సంవత్సరాలుగా ఐ.ఎఫ్.టి.యు పోరాట ఫలితంగా ,సాయి ప్రోద్బలంతో రాయలసీమ మిల్లు యాజమాన్యం మింటు అగర్వాల్,భాస్కర్ రెడ్డి దిగొచ్చి కార్మికులకు రావాల్సిన పూర్తిస్థాయిలో బకాయిలను చెల్లించాతన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేసినటువంటి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి, అడ్వకేట్ జీవన్ సింగ్ కి కార్మికులు ఐఎఫ్టియు బృందం తరఫున విప్లవ వందనాలు తెలియజేశారు. కార్మికులు పోరాటం ద్వారానే మన హక్కులను సాధించుకుంటా మనదానికి ఇదొక నిదర్శనమని కొనియాడారు.ఈ మీటింగ్ సమావేశంలో సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఏఐకేఎంఎస్ నాయకులు ప్రసాద్, ఈరన్న, ఐఎఫ్టియు నాయకులు అనీఫ్,సౌరప్ప, మల్లి, నారాయణ, ఆంజనేయులు, ఏఐఎఫ్ టు యు పై కొట్టాలు బాషా, ఎంటిసి మిల్లు నాయకులు లింగ్గన్న,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అఖండ, నాయకులు వినోద్ కుమార్, బసవ తదితర కార్మికులు పాల్గొన్నారు..

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

: ఎర్రకోట రాజీవ్ రెడ్డి..

ఎమ్మిగనూరు టౌన్, మే 22, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నివాసంలో చేనేత కార్మిక సంఘ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.గత 40 సంవత్సరాలుగా సంస్థలో విధులు నిర్వహిస్తున్న 54 మంది కార్మికులకు జీతాలు పెంచకుండా, ఇటీవల చేరిన ఒక ఉద్యోగికి మాత్రమే వేతనం పెంచడం పట్ల సీనియర్ కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "రూల్స్" పేరుతో జీతాల పెంపును నిలిపివేయడం అన్యాయమని కార్మిక సంఘ నాయకులు మండిపడ్డారు. ఈ సమస్యను వై డబ్ల్యు సి ఎస్ కార్పొరేషన్ సంఘ నాయకులు ఎర్రకోట రాజీవ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అవసరమైతే పర్మినెంట్ మరియు ఔట్‌సోర్సింగ్ కార్మికులంతా ధర్నాకు సిద్ధమని తెలిపారు. తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచని వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్, కెఆర్ నటరాజ్ రెడ్డి, వై డబ్ల్యు సి ఎస్ సంఘ నాయకులు రామచంద్ర, గురుమూర్తి, ప్రచార విభాగ అధ్యక్షుడు చాంద్ బాషా, వాలంటీర్స్ విభాగ అధ్యక్షుడు బాబు లాల్, యువ నాయకులు సప్పోగు ప్రభాకర్ ,మల్కాపురం పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు రోగిని కాపాడిన వెల్దుర్తి సిహెచ్సీ వైద్యులు..

: సకాలంలో చికిత్స అందించి గుండెపోటు బాధితుడి ప్రాణాలు కాపాడిన సిహెచ్ సీ వెల్దుర్తి వైద్యులు...



వెల్దుర్తి, మే 22, ప్రభాతవార్త : కర్నూల్ జిల్లా వెల్దుర్తి మండలంలోని తొగర్చేడు గ్రామానికి చెందిన అమకతాడు నారాయణ (60) అనే వ్యక్తికి అకస్మాత్తుగా తీవ్రమైన ఛాతి నొప్పి, అధిక చెమటలు రావడంతో కుటుంబ సభ్యులు వెల్దుర్తి (సి హె చ్ సి)కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తీసుకొచ్చారు.రోగిని వెంటనే పరీక్షించిన వైద్యుడు డాక్టర్ సోమశంకర వరప్రసాద్ ఈసీజీ నిర్వహించి, ఆయనకు తీవ్రమైన గుండెపోటు (అక్యూట్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్) వచ్చినట్లు నిర్ధారించారు.అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో ఆలస్యం చేయకుండా,వెల్దుర్తి సీఎచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలచంద్రారెడ్డి పర్యవేక్షణలో సుమారు రూ.45 వేల విలువైన ప్రాణరక్షక ఎలాక్సిమ్ ఇంజెక్షన్‌ను అత్యవసరంగా వేశారు.అనంతరం రోగికి మెరుగైన వైద్యం, స్టెంటింగ్ ప్రక్రియ కోసం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)కు తరలించారు.సకాలంలో వ్యాధిని గుర్తించి వెంటనే ప్రాణరక్షక చికిత్స అందించడం వల్ల రోగి ప్రాణాలు కాపాడగలిగామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అందిస్తున్న అత్యుత్తమ వైద్య సేవలను ప్రశంసించారు.రోగి కుటుంబ సభ్యులు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులను ఉన్నత వంతమైన పౌరులుగా తీర్చిదడమే పినాక లక్ష్యం

కర్నూలు సిటీ, మే 22, ప్రభాతవార్త : పినాక ప్రజా సాధికార ట్రస్ట్ ద్వారా విద్యార్థులను ఉన్నతమంతమైన పౌరులుగా తీర్చిదిద్దరమే పినాక లక్ష్యమని ఐఆర్ఎస్ అధికారి బి.యాదగిరి అన్నారు పినాక ప్రజా సాధికార ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని ఎన్.ఆర్.పేట లో గల శ్రీలక్ష్మీ హైస్కూల్లో 21రోజులపాటు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్, స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్,గ్రూప్స్,సివిల్స్ పై గైడెన్స్ కోర్సు శిక్షణ తరగతుల సందర్భంగా ఆయన పినాక తరగతులకు హాజరై గ్రూప్స్ మరియు సివిల్స్,ఇంటర్వ్యూ స్కిల్స్ పై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అమీలియా హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్,న్యూరో ఫిజీషియన్ డాక్టర్ నర్సరాం, కల్లూరు మండల తాసిల్దార్ కే.ఆంజనేయులు,శ్రీ లక్ష్మీ విద్యాసంస్థల డైరెక్టర్ పీ.దీక్షిత్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పినాక కర్నూలు సెంటర్ కోర్సు డైరెక్టర్ రాయలసీమ రవికుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఆదాయపన్ను శాఖ కమిషనర్ బి.యాదగిరి మాట్లాడుతూ పేద గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నతమైన పౌరులుగా,మంచి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో 2014వ సంవత్సరంలో పినాక ప్రజా సాధికార ట్రస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు చిత్తూరు జిల్లాలో రెండు కేంద్రాలతో ప్రారంభమైన పినాక శిక్షణ తరగతులు నేడు రాయలసీమ వ్యాప్తంగా ఎనిమిది కేంద్రాలలో ఉచితంగా శిక్షణనిస్తున్నామని ఇప్పటివరకు 6500 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్,పర్సనాలిటీ డెవలప్మెంట్, గ్రూప్స్, సివిల్స్,గైడెన్స్ కోర్సులో శిక్షణ పొందారని చాలామంది ఉద్యోగాల్లో సైతం ఉన్నారని అన్నారు. అలాగే కల్లూరు మండల తాహసిల్దార్ కే.ఆంజనేయులు అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్,ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ నరసరాం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా విద్యనందించడం అంటే దేశానికి ఉన్నతవంతమైన పౌరులను తీర్చిదిద్ది అందించడమేనని ఈ బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన యాదగిరి సంకల్పం గొప్పదని పినాక సంస్థ కార్యక్రమంలో వారి తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. శ్రీ లక్ష్మీ విద్యాసంస్థల డైరెక్టర్ పి. దీక్షిత్,రాయలసీమ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు,పినాక కర్నూలు సెంటర్ కోర్సు డైరెక్టర్ రాయలసీమ రవికుమార్ మాట్లాడుతూ పినాక సంస్థలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు . ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కె. బలరాం,గణిత అధ్యాపకులు ఈశ్వరయ్య, కురువ సంఘం నాయకులు రంగస్వామి, గుడిసే శివన్న,మదాసికురువ సుంకన్న, కురువ ఎల్లప్ప, బత్తిన కిరణ్ కుమార్, టకురువ ధనుంజయ,కేసీ నాగన్న,బిల్డర్ వెంకటేశ్వర్లు,కె.భరత్ కుమార్, కే.రాము పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభం

ఎమ్మిగనూరు టౌన్, మే 22, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్ ఒకే రాష్ట్రం ఒకే సంకల్పం" కార్యక్రమం శుక్రవారం ఎమ్మిగనూరు పురపాలక సంఘంలో ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూల్ బైపాస్ రోడ్డులోని వెల్కమ్ సర్కిల్ వద్ద ప్రధాన రహదారుల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే స్మశాన వాటిక ముందు పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను కోరారు.అలాగే మే 22 నుంచి జూన్ 20 వరకు నాలుగు విడతలుగా నిర్వహించే కార్యక్రమ షెడ్యూల్‌ను వెల్లడించారు.ఈ నాలుగు వారాల పాటు పారిశుధ్య కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప, మున్సిపల్ డీఈ నీరజ, డీఈ నాయక్, ఏఈ శ్రీకాంత్, పారిశుధ్య ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సిబ్బంది జయవర్ధన్, ప్రజా నాయకులు, మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

క్రిష్ణగిరి, మే 22, ప్రభాతవార్త : మండలంలోని అన్నిశాఖల అధికారులు ప్రజా సమస్యలపై సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మండల యం.పి.డి.ఓ మోహన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగు చున్న అభివృద్ధి పనులు, నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిదులు, అధికారులతో సమీక్ష నిర్వ హించారు. పోతుగల్లు, తాపలకొత్తూరు గ్రామాల్లో నీటిసమస్య ఉన్నట్లు ప్రజాప్ర తినిధులు సభదృష్టికి తీసుకొని వచ్చారు. ఆర్.డబ్యూ. యస్.ఏ.ఇ త్వరలోనే నీటి సమస్య పరిష్కరిస్తా మన్నారు. ట్రాన్స్‌కో ఏ.ఇ మద్దిలేటి మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందన్నారు. దీనిని అధిగమించడానికి సోలార్ విద్యుత్‌ను ఉపయోగించుకోవాలన్నారు. దీనిని సబ్సిడితో పరికరాలు ఇస్తామన్నారు. వ్యవసాయ అదికారి మాట్లాడుతూ రైతులు సబ్సిడిపై పరికరాలు అందజేస్తామన్నారు. ఋతుపవనాల మందగమనం వలన తృ ణదాన్యాల సాగుపై దృష్టి పెట్టాలన్నారు. పంచాయితిరాజ్ ఏ.ఇ జాకీర్ హుస్సేన్ మాట్లాడు తూ మండలంలో చాల గ్రామాల్లో సి.సి రోడ్లు నిర్మాణాలు చేపట్టామన్నారు. పల్లెల రహా దారులను బాగు చేయడానికి నివేదికలు సిద్దం చేశామన్నారు. ఉపాది ఏ.పి.ఓ నాగసులోచన మాట్లాడుతూ పల్లెల్లో పనిలేని వారికి పనులు కల్పిస్తామన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ఉదయం పూట తొందరగా పనులకు వెళ్లాలన్నారు. పశువైద్యాకారి జానకి మాట్లాడుతూ పశువులకు గడ్డి విత్తనాల కావాలన్న రైతులు తమను సంప్రదించాలన్నారు. పశువు లకు వచ్చే వ్యాదులపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చర్చించిన సమస్యలపై నివేదికలు సిద్దం చేసి ఉన్నాతాదికారులకు అందజేస్తామని యం.పి.డి.ఓ తె లిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గోన్నారు.

గోశాలకు పశుగ్రాసం వితరణ

జూపాడుబంగ్లా, మే 22, ప్రభాతవార్త : కర్నూల్‌లోని గాయిత్రి గోసేవా సమితి గోశాలకు జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దొరబాబురెడ్డి దంపతులు శుక్రవారం ఒక ట్రాక్టర్ పశుగ్రాసాన్ని అందజేశారు. ఈ సందర్బంగా గోసేవా సమితి అధ్యక్షులు జగదీశ్ గుప్తా, ఇన్‌చార్జి లక్ష్మణరావులు దొరబాబు కుటుంబ సభ్యులకు క ృతజ్ఞతలు తెలిపారు. గాయత్రి మాతా ఆశీస్సులు ఎల్లవేళాలా ఉండాలని వారు ఆకాంక్షించారు.

మంత్రిని ఘనంగా సన్మానించిన వాసుకుమార్‌రెడ్డి

నంద్యాల, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర న్యాయశాఖ మంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ను ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం తూర్పగల్లు గ్రామ వాసి వాసుకుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్బంగా మంత్రి ఫరూక్ తనకు 39 సంవత్సరాల సుధీర్ఘ అనుభంధాన్ని, రాజకీయ ప్రస్థావనను వాసుకుమార్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. మంత్రిపై ఉన్న అపారమైన అభిమానంతో ఆయన కోసం ప్రత్యేకంగా రాసిన ఒక చక్కని కవితను స్వయంగా పాడి వినిపించారు. అనంతరం మంత్రిని ఘనంగా సత్కారించారు.

ముంపు భాధితులకు 15 రోజులలో న్యాయం జరగాలి

నందికొట్కూరు, మే 22, ప్రభాతవార్త : గత 57 రోజులు నీటి ముంపు భాధితులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పాలకులు కానీ అధికారులు కానీ కనీం పరా మర్శి ంచక పోవడం సిగ్గుచేటని డాక్టర్.కుంచం వెంకట సుబ్బారెడ్డి విమర్శించారు. శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ముంపు భాధితులకు ఆయన సంఘీబావం తెలిపారు. ఆయన మాట్లాడుతు నీటి పారుదల శాఖ మంత్రికి పోలవరం ఉన్న శ్రద్ద రాయలసీమ శ్రీశైలం నిర్వాసితులపై చూపకపోవడం ధుర్మార్గమని ఆయన ఆగ్రహించారు. 15 రోజులలో వారికి 98 జీవో ప్రకారం న్యాయం చేయకపోతే ప్రజాప్రతినిధుల ఇళ్ళను ముట్టడిస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని ఆయన తెలిపారు. జయపన్న, రవి, రాజారావు, నారాయణ, నాగేంద్ర, సాలమ్మ, పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన

వెలుగోడు, మే 22, ప్రభాతవార్త: పట్టణంలోని విజయదుర్గ కాలనీ నందు గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎంపిడిఓ మధుసూధన్‌రెడ్డి అవగాహన కల్పించారు. శుక్రవారం జన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా గిరిజనుల నుండి వారి కాలనీలలో గత సమస్యలు మరియు సంక్షేమ పథకాలకు సంభధించిన అర్జీలను అధికారులకు సమర్పించారు. డిప్యూటి ఎంపిడివో అబ్దుల్ చాంద్‌బాష, ఈఓఆర్డీ మురారి, ఏపివో నాగజ్యోతి, గ్రామ పంచాయితీ ఈవో నరేంద్ర, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, గిరిజనులు పాల్గొన్నారు.

కిశోర బాలికలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

- చదువులో రాణిస్తే మంచి భవిష్యత్ సాధ్యం - సీడీపీఓ మద్దమ్మ

దేవనకొండ, మే 22, ప్రభాతవార్త; కిశోర బాలికలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని సీడీపీఓ మద్దమ్మ సూచించారు. మండలంలోని పి.కోటకొండ గ్రామంలో శుక్రవారం కిషోరీ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కిశోర బాలికలకు ఆర్థిక నిర్వహణ, డబ్బును అర్థం చేసుకోవడం, డబ్బును ఎలా పొదుపు చేయాలి, ఎందుకు పొదుపు చేయాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. డబ్బు అనేది ఒక సాధనం, లక్ష్యం కాదు, దానిని తెలివిగా ఉపయోగించాలి, రోజూ కొంచెం ఆదా చేయడం వల్ల రేపు చాలా సహాయపడుతుందని, దుర్వినియోగం చేసుకోకుండా అనవసరమైన ఖర్చు చేసే ముందు ఆలోచించాలన్నారు. చిన్న ప్రణాళిక పెద్ద తేడాను కలిగిస్తుందని సీడీపీఓ తెలియజేశారు. సూపర్‌వైజర్ చందన, కిషోర బాలికలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

- టీడీపీ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున

దేవనకొండ, మే 22, ప్రభాతవార్త; గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్‌లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున పేర్కొన్నారు. మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ, జెల్లిగేరి, గొల్లగేరి ప్రాంతాలు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో టీడీపీ నాయకులు మల్లికార్జున ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్‌ల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అధికారులతో మాట్లాడి నూతన బోరు, మోటారు బిగించి నీటి సమస్యకు పరిష్కారం చూపించారు. టీడీపీ నాయుకులు, గ్రామ ప్రజలు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు తమదృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. టీడీపీ యూత్ నాయకులు సురేంద్రనాయుడు, పెద్దకౌలుట్లయ్య, ఎర్ర కౌలుట్ల, చిపిరన్న, పాపన్న, లక్ష్మన్న, లాలప్ప, రమణయ్య, సుధాకర్, నరసింహుడు, గిద్దయ్య, పెద్దయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.1,00,101 విరాళం

బనగానపల్లె, మే 22, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా బనగానపల్లి మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.1,00,101 విరాళాన్ని భక్తులు అందజేశారు. నందవరం గ్రామానికి చెందిన నుశి వెంకటరెడ్డి గారి ధర్మపత్ని లక్ష్మీదేవమ్మ దంపతుల కుమారుడు కీర్తిశేషులు నుశి రమణారెడ్డి గారి జ్ఞాపకార్థం, వారి ధర్మపత్ని శంకరమ్మ గారు మరియు కుటుంబ సభ్యులు ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం వీరయ్యస్వామి

దేవనకొండ, మే 22, ప్రభాతవార్త; కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత విద్యుత్ పథకాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం వీరయ్యస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ ఉపకులాలందరూ అర్హులైన ప్రతిక్కరూప్రభుత్వం కల్పిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్వర్ణకారులు 100 యూనిట్‌లు, ఎంబీసీలకు 100 యూనిట్లు, రజకులకు 150 యూనిట్లు, నాయి బ్రాహ్మణులకు 100 యూనిట్లు పథకానికి అర్హులని తెలిపారు. వారందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుట్ పాత్‌లు అక్రమణ.. పాదచరులకు నరకము..

: చర్యలు శూన్యము

నంద్యాల మున్సుపాల్టి, మే 22, ప్రభాతవార్త : నంద్యాల పట్టణంలోని గాంది చౌక్ అపోలో హ్పాటల్ సెవెన్ హిల్స్ హస్పటల్,బైర్మల్ స్ట్రీట్‌తో పాటుపట్టణంలోని పుత్ పాత్‌లను వ్యాపారులు అక్రమించడముతో పదాచరులు నానా అవస్థలు పడుతున్నారు. షాపుల ముందు పుల్ పాత్‌లపై మెటీరియల్ బోర్డులు పెట్టేస్తుండటముతో నడిచేందకు స్థలం లేకుండా పోయింది. వృద్దులు మహిళలు చిన్నారులు ప్రమాదకరముగా రోడ్లపై నడవాల్సి వస్తోంది. ట్రాపిక్ రద్దీలో వాహనాల మద్య నడుస్తూ ప్రణాలు అరచేతిలో పెట్టుకుంటున్నారు. పుట్‌పాత్ పాదచారులకోసమా? వ్యాపారుల కోసమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మున్సుపల్ అదికారులు చూసి చూడనట్లు వదిలేయడముతో అక్రమణలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. ఇకనైనా మున్సుపల్ కమీషనరు స్పందించి పుట్‌పాత్‌లను ఖాళీ చేయించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమదారులకు జరిమాణలు విదించి మళ్లీ అక్రమించకుండాకఠిన చ్యలు తీసుకోవాలని పాదచరులు కోరుతున్నారు. పాదచారుల హక్కులను కాపాడాలని నంద్యాల ప్రజలు డిమాండు చేస్తున్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు, మే 22, ప్రభాతవార్త : లోక కల్యాణం కోసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం శుక్రవారంనాడు ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామి వారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

ఆటో అడ్డు ప్రయాణికులకు ఇక్కట్లు...!

శ్రీశైలంప్రాజెక్టు, మే 22, ప్రభాతవార్త : నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం,శ్రీశైలం మండలం, సుండిపెంట గ్రామంలోని బస్టాండులో ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు.సువిశాలమైన బస్టాండు ఏర్పాటు చేసిన బస్టాండులో ఆటోవాలాలు ప్రయాణికుల వేచి ఉండే షెడ్డుకు అడ్డంగా ఆటోలు అడ్డు పెట్టుతుండడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడంలేదు. అదే విధంగా ప్రవేటు జీపులు ఇష్టారాజ్యాంగా ధర్జాగా ఆర్‌టిసి బస్సులకు అడ్డంగా పెట్టుతూ ప్రవేటు వ్యాపారం జోరుగా సాగిస్తున్నరని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆటోలు, జీపులు అడ్డుగా నిలపడంతో ఆర్‌టిసి బస్సులోకి ఎకే ్కందుకు ప్రయత్నిస్తున్న వారికి నిరాశ మిగులుతుంది. వాహనాలు తప్పించుకోని బస్సులు వద్దకు వెళ్లేసరికే అప్పటికి ముందుకు సాగిపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. సుండిపెంట గ్రామంలో తిరిగే ఆటోలు కొన్ని,జీపులు కొన్ని కాలం చెల్లినవి కూడా త్రిప్పుతున్నట్లు విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. మరి కొన్నింటికి సరియైన పత్రాలు కూడా లేకుండా నడుపుతులన్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇటువంటి వాటిపై ఆటో యూనియన్ సంఘాలు, జీపు యూనియన్ సంఘాల నాయకులు ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా సూచనలు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఈక్రమంలోనే సుండిపెంట గ్రామంలో ఉన్నా వాహనాలను ఆర్‌టిఓ అధికారులు,స్థానిక పోలీస్ అధికారులు చోరవచూపి నిబందలనలకు విరుద్దంగా ఉన్నా వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటే బాగుంటుందని కాలనీ ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా ప్రయాణికుల వేచిఉండే షెడ్డు వద్ద ఆటోలు, జీపులు అడ్డుపెట్టకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు, మే 22, ప్రభాతవార్త : లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడా ్డయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ధమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

శ్రీశైలంప్రాజెక్టు, మే 22, ప్రబాతవార్త : లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

గిరిజునుల అభివృద్ధికి పెద్దపీట

- ఎంపీడివో భాగ్యలక్ష్మీ

రుద్రవరం, మే 22, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎంపీడివో భాగ్యలక్ష్మీ అన్నారు. శుక్రవారం మండలంలోని హరినగరం గ్రామంలో ఏర్పాటుచేసిన జన్ భాగిదారి ప్రొగ్రామ్‌లో ఆమె పాల్గొన్నారు. జన్ భాగిదారి ప్రొగ్రామ్‌లో జన్ సులువాయి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం ద్వారా గిరిజనుల నుండి వారి సమస్యల ఆర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు.అలాగే నర్సాపురం స్వర్ణ గ్రామం నందు నిర్వహించే సర్వేను ఆమె తనిఖీచేశారు. ప్రస్తుతం సెన్సస్ 2027 సర్వే గురించి తెలుసుకొని సిబ్బందికి సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని అదేశించారు. ఈమె వెంట పంచాయితీ కార్యదర్శి మౌలిక, ఆశాలు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీశ్రీ కంబగిరి లక్ష్మీ నరసింహస్వామి 16వ కళ్యాణ మహోత్సవాలు

సంజామల, మే 22, ప్రభాతవార్తః సంజామల మండలం పేరుసోముల గ్రామంలో శ్రీశ్రీ కంబగిరి లక్ష్మీనరసింహస్వామి వారి 16వ కళ్యాణ మహోత ్సవ వేడుకలు ఈనెల 27 నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా మహోత్స్సవ కార్యక్రమానికి సంబంధిత ఆహ్వానపత్రికను ఆలయ నిర్వాహకులు రాంమోహనస్వామి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డికి అందజేశారు.

బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్ఐ తిరుపాలు - చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠినచర్యలు

పాములపాడు, మే 22, ప్రభాతవార్తః ముస్లీంలు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం పాములపాడు పోలీస్‌స్టేషన్ అవరణలో వివిధ మతపెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర ్బంగా ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచనలు చేశారు. హిందూ, ముస్లీం, క్రిస్టియన్ మతాలను ఒకరినొకరు గౌరవించుకునేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మతపెద్దలు జాగ్రత్తలు తీసుకొని పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఏదైనా సమస్య ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఏవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

చెంచుగూడెంలలో మౌలిక వసతులు కల్పించాలి

- స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత ్సరాలు దాటిన కనీసవసతులు కరువు

పాములపాడు, మే 22, ప్రభాతవార్తః చెంచుగూడెంలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబరు లింగాల నాగరాజు కోరారు. ఆయన మండలంలోని వేంపెంట చెంచుగూడెం, కొత్తపల్లె మండలంలోని చెంచుగూడెంలు, ఆత్మకూరు మండలంలోని నల్లకాల్వ చెంచు గూడెంను పరిశీలించారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత ్సరాలు దాటినా నేటికి గిరిజనులకు మౌలిక వసతులు కరువయ్యాయని ఉండదానికి నీడ లేదని పక్కా గృహాలు లేక ఎంతో అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం నుండి గిరిజనులకు గృహాలు మంజూరవుతున్నప్పటికి వాటిని నిరి ్మంచుకునేందుక గిరిజనులకు స్తోమత లేకపోవడంతో అధికారులు థర్డ్‌పార్టీకి అప్పగించడం జరిగింది. అయినప్పటికి థర్డ్‌పార్టీ పక్కాగృహాలు నేటికి పూర్తిచేయలేదన్నారు. వేంపెంట చెంచుగూడెంలో గిరిజనులు పక్కా గృహాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గిరిజనులకు గృహాలు, విద్య, వైద్యం, తాగునీరు వసతులు కల్పించాలని కోరారు. తదితర సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు.

అహోబిలంలో తలనీలాల వేలంపాట రద్దు

ఆళ్లగడ్డ, మే 22, ప్రభాతవార్తః అహోబిలం మఠం పరంపరాదిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో 2027 మార్చి 31తో ముగిసే 2026-27 ఆర్థికసంవత ్సరానికి సంబంధించ మానవ కేశాల సేకరణ, అలాగే విసర్జ హక్కుల వేలం కోటి యాభై లక్షల రూపాయలతో కనీస ధరను నిర్ణయించిన వేలం పాట శుక్రవారం పోలీస్ గట్టిబందోబస్తుతో బహిరంగ వేలం షెడ్యూల్‌చేసి నిర్ణయించారు. వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు టెండరుదారులు నిర్ణయించిన కనీసధరను అలాగే వేలం నిబంధనలు తగ్గించమని, సడలించమని కోరుతూ సంప్రదింపులు జరిపారు. వేలం ప్రక్రియలో ప్రకటించిన కనీస ధరకు అంతకంటే ఎక్కువ ధరకు చెల్లుబాటు అయ్యే బిడ్‌ను దాఖలు చేయడానికి ఏఒక్కరు ముందుకు రాకపోవడంతో వేలం పాటను దేవస్థానం సీఏవో పార్థసారధి రద్దుచేశారు. ఈవేలం పాటను అహోబిలం మఠం ఉన్నతాధికారుల అదేశాల మేరకు తిరిగి ప్రకటించడం జరుగుతుందని దేవస్థానం సీఏవో పార్థసారధి తెలిపారు. టెండరు ప్రక్రియకు సీఈవోలు నాగరాజరావు, బివి రమణ, ఎస్ఐలు వరప్రసాద్, జయప్ప, శ్రీకాంత్, రామిరెడ్డిలు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

- విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి - సీఎస్ఆర్ హెడ్ రవికుమార్

గడివేముల, మే 22, ప్రభాతవార్త; జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు గడివేములలో స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో గడివేముల, బిలకలగూడూరు, బూజునూరు, బొల్లవరం, మంచాలకట్ట గ్రామాల్లో ఇంటర్, డిగ్రీ, ఐటీఐ చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగులకు సోలార్ టెక్నికల్ కోర్సుపైన మూడు నెలలు ఉచితంగా 15 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. జేఎస్‌డబ్ల్యూ ప్లాంట్ యూనిట్ హెడ్ చేతులమీదుగా శుక్రవారం సర్టిఫికెట్లను అందించారు. 15 మంది విద్యార్థులకు జాబ్ ప్లేస్‌మెంట్ చూపించారు. సీఎస్ఆర్ హెడ్ రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో జాబ్ రావడం చాలా కష్టంగా మారిందని, ప్రతిఒక్కరూ స్కిల్స్‌ను మెరుగు పరుచుకుంటే ఉద్యోగాలు వస్తాయన్నారు. వచ్చిన ఉద్యోగంతో సంతృప్తి చెందాలన్నారు. నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌డబ్ల్యూ హెడ్ బాబుసాయి, టెక్నికల్ హెడ్ నాగరాజు, క్రిష్ణ, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధి పనికి వెళ్లి కూలి మృతి



ఆలూరు, మే 22, ప్రభాతవార్త; ఆలూరు మండలం అరికెర గ్రామంలో ఉపాధి పనుల కోసం వెళ్లి అరికేర గ్రామానికి చెందిన తిమ్మప్ప మృతి చెందాడు పనులు చేస్తుండగా స్ట్రోక్ రావడంతో ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు విషయం తెలుసుకున్న కూలీలు వెంటనే ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు అప్పటికైనా మృతి చెందినట్లు డాక్టర్ తెలపగా విషాద ఛాయలు అమలుకున్నాయి విషయం తెలుసుకున్న ఆలూరు ఎంపీడీవో మద్దిలేటి ఏపీఓ శ్రీనివాసులు వారి కుటుంబాన్ని పరామర్శించారు మృతి చెందిన మల్లయ్యకు భార్య నలుగురు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

బాలికలు ప్రలోభాలకు గురికావద్దు..

: ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వర



ఆత్మకూరు, మే 22, ప్రభాతవార్త ; శుక్రవారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో ఆత్మకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ కోటేశ్వరమ్మ అధ్యక్షతన భేటీ బచావో భేటీ పడావో మరియు కిషోరీ వికాసం 2026 వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ అనే అంశంపై బాల బాలికలకు అవగాహన కల్పించారు. అలాగే ఆమె మాట్లాడుతూ బాలికలు సోషల్ మీడియా ప్రభావానికి గురి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సంరక్షణ అధికారి దర్గయ్య మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలకి వివాహం చేయరాదని, బాలికలను బాగా చదివించి వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలాగా చూడాలి అని కోరారు. అలాగే ఆత్మకూరు మండలం సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమలి మాట్లాడుతూ బాల్యవివాహాలు మీ ప్రాంతంలో జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి తెలుపగలరని కోరారు, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కావున టోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేసి తెలుపగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొనడం జరిగింది.

04 page 23_04 page 23.qxd 22-05-2026 PM 11:03 Page 1

ఎయిడ్స్ నివారణకు కృషి చేయాలి

: హెచ్ఐవి బాధితులు చికిత్స మధ్యలో మానేయకుండా ప్రత్యేక చర్యలు

కర్నూలు, మే 22, ప్రభాతవార్త :

జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ, చికిత్స మరియు నియంత్రణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రంలో తొలి స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎయిడ్స్ నివారణ, నియంత్రణ అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి బాధితులు ఎవరూ చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. చికిత్స నిలిపివేసిన వారిని తిరిగి వైద్య సేవల్లోకి తీసుకురావడానికి ఇంటి సందర్శనలు, ఫోన్ ఫాలోఅప్స్ నిర్వహించాలని ఆదేశించారు. సమాజంలో ఉన్న అపోహలు, భయాల కారణంగా బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్న బాధితులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని తెలిపారు. హెచ్ఐవి బాధితులకు నిరంతరాయంగా చికిత్స అందేలా చూడాలని, మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఏఆర్టి సిబ్బంది, గ్రామీణ స్థాయి ఆరోగ్య సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన చోట మొబైల్ వాహనాల ద్వారా కూడా మందులు అందించాలని ఆదేశించారు. హెచ్ఐవి నియంత్రణలో 95 లక్ష్యాల సాధనలో జిల్లా ఇప్పటికే మొదటి లక్ష్యాన్ని చేరుకుందని కలెక్టర్ తెలిపారు. వంద మందిలో 95 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి జిల్లా రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిచిందన్నారు. అయితే రెండో 95 లక్ష్యంలో ఇంకా పురోగతి అవసరమని, ముఖ్యంగా చికిత్స నిలిపివేసిన బాధితులను తిరిగి చికిత్సలోకి తీసుకురావడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం వైరల్ లోడ్ పరీక్షల లక్ష్యం 99 శాతం కాగా ఇప్పటికే 96.8 శాతం పురోగతి సాధించామని, మిగిలిన లక్ష్యాన్ని కూడా సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ సుకుమార్, డీఎంహెచ్ఓ డా.కామేశ్వరరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ పీడీ రమణరెడ్డి, జిల్లా కుష్ఠ వ్యాధి అధికారి డా.భాస్కర్‌రాజు, ఐసీడీఎస్ పీడీ విజయ, డీసీహెచ్ఎస్ డా.జాఫ్రుల్లా, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జవహర్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి, ఎయిడ్స్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జొన్నగిరి సమీపంలో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించాలి

: బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతా మాధురి

డోన్ మే 22 ప్రభాతవార్త :

డోన్ సబ్ డివిజన్ పరిధి ప్రాంతాల్లో ఉన్నటువంటి జొన్నగిరి గ్రామ రైతుల సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతా మాధురి బిజెపి సీనియర్ నాయకులు కొత్త కాపు హేమ సుందర్ రెడ్డి లు శుక్రవారం రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గారిని కలిసి రైతుల సమస్యలను గురించినట్లు గీతా మాధురి తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ జొన్నగిరి గ్రామ ప్రాంతాల్లో చాలా కాలంగా పండ్ల తోటలో పంటలు రావడంలేదని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని బొల్లావాని పల్లె గ్రామ రైతులు మంత్రికి కొల్లు రవీంద్ర కు విన్నవించుకున్నారు తమరైన రైతుల కు న్యాయం చేయాలని కోరారు అలాగే పగటిరాయి గ్రామానికి చెందిన రైతు మాధవి వెంకటరాముడు పొలంలో వ్యవసాయం చేస్తుండగా మైనింగ్ వారు బ్లాస్టింగ్ చేస్తే అక్కడ ఉన్న కాడెద్దుల మీద రాళ్లు పడ్డాయని రైతులు వాపోయారు కలెక్టర్ గారి చుట్టూ తిరిగినా కూడా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మైనింగ్ చేస్తూ ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థాలు ఎక్కడికి పోతాయి అని అవి భూగర్భంలోకి పోయి పొగర్పు జలాలు కలుషితం అవుతాయని వాటి ద్వారా చుట్టు గ్రామాల్లో ఉన్న ప్రజలు అనారోగ్యం పాలవు తారని అదేవిధంగా ప్రజలు అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడతారన్నారు మంత్రికి వివరించారు అందుకు స్పందించిన మంత్రి సానుకూలంగా రైతులకు న్యాయం జరిగే విధంగా ఏర్పాటు చేస్తానని బిజెపి నాయకులకు రైతులకు హామీ ఇచ్చారు

జొన్నరైతు సమస్యలు జాయింట్ కలెక్టర్ దృష్టికి

– జొన్నలు అలస్యం చేయకుండా కొనుగోలు చేయాలి
మార్క్‌ఫెడ్ డైరెక్టరు తాతిరెడ్డి తులసిరెడ్డి

నంద్యాల మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:

నంద్యాల పార్లమెంట్‌లోని జొన్న రైతుల సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ దృష్టికి మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి తీసుకువెళ్ళారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయంట్ కలెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన చేపట్టిన సూరజ్ ధనంజయ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా జొన్నరైతులు పడుతున్న సమస్యలు ఆయనకు వివరించారు. పార్లమెంట్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున జొన్న రైతులు వేర్ హౌస్ గోడౌన్ వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు. గత మూడ రోజులుగా రైతులు వస్తూన్నా రైతులకు సంభంధించిన జొన్నలు త్వరితగతిన అన్లోడు కావడంలేదన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన జొన్నలు అన్ని కొనుగోలు చేసేవిధంగా చూడాలన్నారు. అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని కోరారు. రైతులకు సంభంధించిన జొన్నలు 10 వేల టన్నులు ప్రభుత్వ అనుమతులతో కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ఇబ్బందులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జేసి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణాపురం చెందిన సీనియర్ రైతు నాయకులు భాలీశ్వర్‌రెడ్డి, నంద్యాల రామకృష్ణారెడ్డి, మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఇతర గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

మంత్రి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రత్యేక డిప్యూటి కలెక్టర్

నంద్యాల మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:

పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్‌ను కర్నూలు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శివప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాకు సంభంధించిన పలు పరిపాలనా పరమైన అంశాలపై మంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల తహసిల్దార్లు శ్రీనువాసులు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

బనగానపల్లె, మే 22 ప్రభాతవార్త:

సంజామల మండలం పేరుసోముల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహ స్వామివారి 16వ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఈ నెల 27వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ నిర్వాహకులు శ్రీ రామ్మోహన స్వామి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డికి అందజేశారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

నేడు అపరేషన్ క్లీన్‌స్వీప్

– రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న పారిశుద్ధ్య కార్యక్రమం
– మంత్రి టీజీ భరత్ గుప్తా, కలెక్టర్ డా.ఏ సిరి హాజరు
– నగరాన్ని పరిశుభ్రతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

కర్నూలు మున్సిపల్, మే 22, ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అపరేషన్ క్వీన్‌స్వీప్ కార్యక్రమాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం తెలిపారు. ఉదయం 7 గంటలకు నగరంలోని వినాయక ఘాట్ వద్ద నిర్వహించే కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ ఏ సిరి హాజరుకానున్నట్లు తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఈకార్యక్రమం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నగరపరిశుభ్రతను మెరుగుపరచడం ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంపొందించడం కాల్వలు, డ్రైన్‌లు, రోడ్లు, శుభ్రపరచడం, చెత్త నిర్వహణకు సమర్థవంతంగా చేపట్టడం ఈకార్యక్రమ ప్రధానలక్ష్యమన్నారు. ఈకార్యక్రమాన్ని నాలుగు వారాల పాటు ప్రత్యేక కార్యచరణతో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగస్వాములు కావాలని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కమిషనర్ కోరారు.

నేరస్తులకు శిక్ష పడేలా కేసుల దర్యప్తు చేపట్టాలి

నంద్యాల, క్రైమ్,మే 22,ప్రభాతవార్త :

నంద్యాల జిల్లా లో నేరస్తులకు త్వరగా శిక్ష పడేలా కేసులుదర్యాప్తు వేగవంతము చేయాలని ఎయస్పి యుంగదర్‌బాబు పోలీసు అదికారులకు సూచించారు. జిల్లా యస్ని సునీల్ షేరాన్ అదేశాల మేరకు నంద్యాల శుక్రవారము పోలీసు కార్యాలయంలో కోర్టు మానిటరింగ్ సెల్ అదికారులుమరియు నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అదికారులతో అడిషనల్ ఎస్పి యుగందరుబాబు ఆద్వర్యంలో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేషము నిర్వహించారు. ఈసందర్భ మగూ అయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిదిలోని అన్ని పోలీసుస్టేషన్‌ల్లోకోర్టులల్లో పెండింగులో ఉన్న కేసులు సాక్ష్యాదారాలు ప్రవేషపెట్టి మరియు నిందితులకుశిక్షలు పడేలా చేయడములో కోర్టు కానిస్టేబుల పాత్రపై నుదీర్గంగా చర్చించారు. బాదితులకు న్యాయం జరగాల్సిన సమాజములో నేరాల శాతము తగ్గిలన్నా కోర్టులలో కేసులె నిరూపణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. పోలీసు శాఖను ఎంత కష్టపడి దర్యాప్తు చేసినప్పటికి కోర్టులో సరైన సాక్ష్యాదారాలను ప్రవేషపెట్టి కేసులను నిరూపించి నిందితులకు శిక్ష పడినప్పడే బాదితులకు నిజమైన న్యాయం జరుగతుందన్నారు. అ మహత్తర బాద్యత కోర్టు కానిస్టేబుల్‌పైనే ఉందన్నారు.
ముఖ్యమైన అదేశాలుపోలీసు అదికారులు ప్రతి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి సాక్షులను సమయానికి

కోర్టులో ప్రవేషపెట్టడము ప్రభుత్వలాయర్లతో సమన్వయము చేసుకోవడములో చిత్తశుద్ధితో వ్యవహరించాలికోర్టులో కేసుల గురించిన సమాచారము ఎప్పటికప్పుడుపోలీసు అదికారులు తెలుసుకుని కోర్టు కానిస్టేబుల్లను నిరంతరము గైడ్ చేస్తూ ఉండాలన్నారు.విదుల్లో ఉతనతమ ప్రతిభ కనబరిచి నిందితులకు శిక్షలు పడేలా నిజాయితీగా కీషి చేసి కోర్టు కానిస్టేబుల్లను గుర్తించి వారికి తగిన రివార్డులు మరియు ప్రశంసా పత్రాలతో ప్రోత్సహిస్తామన్నారు. విదుల్లో నిర్లక్ష్యం వహించిన చట్టానికఅతిక్రమించిన లేద నేరస్తులకు అనుకూలంగా వ్యవహరించినా వారిపై శాఖాపరమైన కఠిన క్రమశిక్షణాచకర్యలు తప్పవన్నారు. ఈ సమావేషములో డివిజన్ అడిషనలన ఎస్పిపి జావలి కోర్టు మానిటరింగన సెల్ అదికారులు మరియు జిల్లాఒని వివిద పోలీసు స్టేషన్‌లకు చెందిన అదికారులు కోర్టు కాఇనస్టేబుల్లఉ పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా బక్రీదు పండుగ వేడుకలను జరుపుకుందాం

: ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్. రామాంజి నాయక్

ఆత్మకూరు మే 22 ప్రభాతవార్త :

బక్రీద్ పండుగ ను అన్ని కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని ఆత్మకూరు డి.ఎస్.పి. ఆర్.రామాంజి నాయక్ అన్నారు శుక్రవారం పట్టణంలోని ఎమ్. ఎమ్. ఫంక్షన్ హాల్ అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి. ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డీఎస్పీ రామంజి నాయక్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల కమ్యూనిటీ పెద్దలు, మత పెద్దలు కలిసికట్టుగా బక్రీద్ పండుగను శాంతి యుతంగా జరుపుకోవాలని అన్నారు. పట్టణంలో మత సామరస్యాన్ని, శాంతి భద్రతలను కాపాడటానికి పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పండుగను ఎవరికీ ఇబ్బంది కలగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని అధికారులు ప్రజలకు సూచించారు. పండుగ సజావుగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి

చేశారు. నేటి ఆధునిక కాలంలో సోషల్ మీడియా (వాట్సాప్ , ఫేసుబుక్ , ట్విట్టర్ , ఇంస్టాగ్రామ్) పాత్ర పెరిగిన నేపథ్యంలో, యువత చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు వర్గాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా, రెచ్చగొట్టే కామెంట్లు, మార్ఫింగ్ చేసిన ఫోటోలు లేదా పాత వీడియోలను షేర్ చేయడం వంటివి చేస్తే సైబర్ క్రైమ్ చట్టాల కింద కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. వదంతులను నమ్మవద్దని, ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు ఈ సమావేశంలో తాసిల్దార్ రత్న రాధిక మున్సిపల్ కమిషనర్ ఎస్. జేబీ తోపాటు టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పటాన్ నాగూర్ ఖాన్ నూరు బేగ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరహరి సత్యనారాయణ అన్ని సామాజిక వర్గాల కమిటీ తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికి తీయాలి : డీఎస్డీవో భూపతిరావు

కర్నూల్ స్పోర్ట్స్ మే 22 ప్రభాతవార్త :

క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు నిర్విరామంగా కృషి చేస్తున్నారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి డీఎస్డీవో భూపతిరావు ప్రశంసించారు.గురువారం కర్నూలు జిల్లా డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గార్గేయపురం చెరువులో నిర్వహించిన జిల్లా స్థాయి డ్రాగన్ బోట్ ఎంపిక పోటీలను ఆయన రాష్ట్ర డ్రాగన్ బోట్ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడలపై ఆసక్తి పెరుగుతుండటం సంతోషకరమని అన్నారు. జిల్లా స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపేందుకు ఇటువంటి

ఎంపిక పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.క్రీడాకారులు కఠోర సాధన చేసి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడాకారుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసేందుకు డీఎస్డీవో భూపతిరావు స్వయంగా క్రీడాకారులతో కలిసి డ్రాగన్ బోట్‌ను నడిపి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు లోకేష్,గంగాధర్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసు, సీనియర్ క్రీడాకారుడు శేఖర్ లు పాల్గొన్నారు.

ఉక్కపోతకు చెక్ పెట్టిన.. గాలి వాన

: రేకులషెడ్డు కింద పడి 20గొర్రెలు మృతి
: విరిగి పడ్డ విద్యుత్ స్థంభము

కోవెలకుంట్ల, మే22,ప్రభాతవార్త :

వైశాక మాసము అరంభము నుండి ఉక్క పోతతో హడ్‌ఎత్తిన జనంనకు గాలివాన రూపములో చెక్ పెట్టినట్లు అయింది. గురువారము రాత్రి ప్రొద్దుపోయిన పిదప గాలి వాన రూపములో నంద్యాల జిల్లాలో భీవత్సము సృష్టించింది. ఈ బీవత్సము జిల్లాలో పలు చోట్ల వట వృక్షాలే విరిగి పడ్డాయి,. అలాగే విద్యుత్ స్థంబాలు కూడా విరిగి పడగా గురువారము రాత్రి నుండిశుక్రవారము సాయంత్రము వరకు విద్యుత్ అదికారులు మరమ్మత్తు పేరుతో జనానికి ఎండ వేడికంటే అదికమంగా ఉక్క పోత పోయించారు. అలాగే గాలివాన బీవత్సములో రేకుల షెడ్డు కింద పడి 20 గొర్రెలు మృత్యువాతన పడ్డాయి. వివరాలోకి వెల్లితే గత 15 రోజులు నుండి జిల్లా ప్రజలు ఉష్ణోత్తల దెబ్బకు విల విలాడారు. అయితే గత వారము రోజులు నుండి మరీ విపరీతము ఉష్ణోగ్రత్తలు పెరగడముతో జనము ఉక్క పోతకు తట్టుకోలేక ఇళ్లకే పరిమితము అయ్యారు. ఇలాంటి తరుణంలో గరువారము రాత్రి ప్రొద్దు పోయిన పిదప నంద్యాల జిల్లా వ్యాప్తంగా గాలి వాన బీవత్సము సృష్టించింది, వడగండ్లతో కూడిన వర్షము పడటముతో ఒక్క సారిగా ఉక్క పోతకు చెక్ పెట్టింది. అయితే ఈ గాలి వాన దెబ్బరు జిల్లా వ్యాప్తంగా బారీగా నష్టము వాటిలిందని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ శాఖకు బారీగా నష్టము వాటిల్లింది. అయితే బీవత్సమునకు సంజామల మండలంలోని ముదిగేడు వద్ద రేకుల షెడ్డు నేలకు ఒరిగిఅక్కడే సేద తీర్చుకుంటున్న గొర్రెల మందపై పడింది. ఈ ప్రమాదము 20 గొర్రెలు అక్కడిక్కడే మృత్యుఒడిలోకి జారుకున్నాయి.ఈ గొర్రెలు అవుకు మండలానికి చెందినఊనంతల గ్రామానికి చెందిన సుబ్బయ్య అనే రైతు కు చెందినవి. ఈయన

ముదిగేడు గ్రామంలో పగలంతా వాటిని మేపుకుంటు రాత్రిఒ సమయంలో గ్రామ సమీపములో ఉన్న రేకుల షెడ్డు వద్ద సేద తీర్చుతున్న సమయంలో ఈ బీవత్సము జరిగింది. దీనితో అ రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న సంజామల పశుసంవర్థక శాఖ ఎడిఎ కొండారెడ్డి డాక్టరు కిశోరు యంపిడిఒ సాల్మన్ అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే గాలి వాన బీవత్సమునకు కోవెలకుంట్ల మండలంలోని గుంజలపాడు రోడ్డులో బారీ వృక్షాలు విరిగినేలకు ఒరిగాయి. అలాగే అదే రోడ్డులో విద్యుత్ స్థంబాలు విరిగి పడ్డాయి. పట్టణంలో పలు చోట్ల వీదులో ఉన్న బారీ చెట్లు విరిగి పడ్డాయి. అలాగే కేబుల్ వయర్లు కూడా తొగిపడ్డాయి. మొత్తం మీద ఉక్క పోతకు గాలి వాన చెక్ పెట్టిన కోవెలకుంట్ల మండలంలో అపార నష్టము మాత్రము జరిగింది.

ప్రజా సమస్యల పరిష్కారం పైనే తమ దృష్టి ఎమ్మెల్యే కోట్ల

డోన్ మే 22 ప్రభాతవార్త :

డోన్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యల పరిష్కారం పైనే తమ దృష్టిని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు మిషన్ ద్రోణాచార్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డోన్ పట్టణంలోని ఆరవ వార్డులో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంట వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు వార్డులలో కాలువలు డ్రైనేజ్ పారిశుధ్య సమస్యలను స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి తండ్రి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు విద్యుత్ స్తంభాలు ఇతర మౌలిక సదుపాయాలు సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు ప్రజల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధిశగా తీసుకెళ్తామని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు ఆయన వెంట టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

దేవేందర్ రెడ్డి రమణారెడ్డి లను పరామర్శించిన

: మాజీ మంత్రి బుగ్గన

డోన్ మే 22 ప్రభాతవార్త :

డోన్ మండల పరిధిలోని కొత్తకోట గ్రామానికి చెందిన దేవేందర్ రెడ్డి రమణారెడ్డి లు అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకొని శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కొత్తకోట గ్రామానికి చేరుకొని వారిని పరామర్శించి వారి ఆరోగ్యాల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు నియోజకవర్గంలో ఉన్న ప్రతి వైసిపి కార్యకర్తలు కు ఏ సమస్యలు వచ్చినా వారికి బుగ్గన కుటుంబం అండగా ఉంటుందని ఆయన వెంట రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి తిర్నం పల్లె తిరుమలరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు డోన్ మండల అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది నాగభూషణ్ రెడ్డి బొబ్బుల శివరామిరెడ్డి బుగ్గన జై చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కరెంట్ తగిలి వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల, మే 22, ప్రభాతవార్తః

కొలిమిగుండ్ల మండల బందార్లపల్లె గ్రామంలో కొండన్న కుమారుడు చాకలి రామాంజనేయులు (53) అనే వ్యక్తి లక్ష్మీకాంతరెడ్డి గనికుంట వద్ద బట్టల డ్రమ్ ఎత్తుకొని వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అక్కడున్న కరెంటు మోటార్‌పై పడగా కరెంట్‌షాక్ తగిలి గాయాలు అవ్వగా చికిత్సనిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుని కుమారుడు చాకలి వెంకటప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

రైతు బజార్‌లో మామిడి, అరటి పండ్ల పక్వీకరణపై అవగాహ

కర్నూలు అర్బన్ మే 22 ప్రభాతవార్త

కర్నూలు సీక్యాంప్ రైతు బజార్‌లో మామిడి, అరటి పండ్ల పక్వీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ శాఖ కంట్రోలర్ శ్రీరాములు, సిబ్బంది, జిల్లా వినియోగదారుల పరిరక్షణ మండలి కార్యదర్శి శివమోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణి, కర్నూలు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండ్లను రసాయనాల ద్వారా కృత్రిమంగా పక్వీకరించడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. తనిఖీలలో భాగంగా 9 మామిడి పండ్లు, ఒక అరటి గుత్తి, ఒక పచ్చి అరటి గుత్తి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం విశ్లేషణకు పంపించారు. మొత్తం 11 నమూనాలను అధికారులు సేకరించారు.